విశాలాంధ్ర శ్రీకాకుళం
పేజి నెం. 9
శుక్రవారం 16, ఆగస్టు 2024

రాజేశ్వరికి జిల్లా ఉత్తమ ఆశావర్కర్ అవార్డు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలము బోరుభద్ర పిహెచ్‌సి పరిధిలో కల మేఘవరం పంచాయతి ఆశా వర్కర్ సూరాడ రాజేశ్వరికి, జిల్లా ఉత్తమ ఆశావర్కర్ అవార్డు లభించింది. స్వతంత్ర దినోత్సవము సందర్భముగా శ్రీకాకుళంలో కోడి రామ్మూర్తి స్టేడియంలో రాష్ట్ర వ్యవసాయ, మత్యశాఖ, మార్కెటింగ్ డైరీ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతులు మీదుగా గురువార అందుకున్నారు. అవార్డు లభించినందుకు, వైద్యాధికారి డాక్టర్ అవని, వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : 78వ స్వాతంత్ర్య దినోత్సవ జాతీయ జెండాను వ్యవసాయ, మార్కెటింగ్, పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్‌శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. గురువారం ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పాల్గొని గౌరవ వందనం చేశారు. మైదానంలో పోలీసులు, హెూం గార్డులు, ఎన్.సి.సి.కేడెట్లు నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 78వ స్వాతంత్ర్య దినోత్స నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రసంసా పత్రాలు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలలో న్యూ సెంట్రల్ స్కూల్, పియన్ కాలనీకి మొదటి బహుమతి, కెజిబివి గారకు రెండవ బహుమతి, ఐటీడీఏ తృతీయ స్థానం అలాగే శకటాల ప్రదర్శనలో ఐసిడిఎస్ ప్రథమ బహుమతి, వ్యవసాయ శాఖ ద్వితీయ బహుమతి, పౌరసరఫరాలు తృతీయ బహుమతి కైవసం చేసుకున్నాయి. వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, సమగ్ర శిక్ష, ఉద్యానవన శాఖ, గిరిజన సహకార సంస్థ, అగ్నిమాపక శాఖ, డిఆర్డిఎ, ఎపిఎంఐపి, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, చేనేత మరియు జౌళీ శాఖ, అటవీ, తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. అనంతరం జనగణ మన గీతంతో ముగించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ మహమ్మద్, జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, ఆర్డీఓసి హెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

త్యాగమూర్తుల ఆశయాలను కొనసాగించాలి

మాజీ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - నరసన్నపేట : దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎంతో మంది త్యాగమూర్తుల ఆశయాలను మనం కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే, జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కృష్ణదాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్జనకు కృషి చేసిన సమరయోధులను ఎల్లప్పుడూ గుర్తించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్‌పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణ, వైసిపి నాయకులు, చింతు రామారావు, కెసిహెచ్‌బి. గుప్తా, సురంగి నర్సింగరావు, ముద్దాడ బైరాగినాయుడు, వాన గోపి, కనపల శేఖర్ రావు, కణితి కృష్ణారావు, కణుసు సీతారాం, తోట భార్గవ్, బొబ్బాది ఈశ్వరరావు, కోటిపల్లి శ్రీనివాసరావు, ధర్మాన జగన్మోహన్‌రావు, వైశ్యరాజు కేశవరాజు, నేతింటి రాజేశ్వరరావు, దండి జయప్రకాష్, చింతల వెంకటరమణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే నరసింహమూర్తి ఆదర్శం

ఘనంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వక్తలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఉపాధ్యాయ వృత్తికే ప్రధాన ఉపాధ్యాయులు దివంగత మణిపాత్రుని నరసింహమూర్తి ఆదర్శమని మండలంలోని బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం.రామకృష్ణ తో పాటు పలువురు వక్తలు కొనియాడారు. గురువారం పాఠశాల ఆవరణలో పాఠశాల వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, మని పాత్రుని నరసింహ మూర్తి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, మారుమూల గ్రామమైన బోరుభద్ర లో 1975 లోనే హైస్కూల్ తీసుకురావడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా, 1988లో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కిందన్నారు. ఆ రోజుల్లో కేవలం ఐదుగురు ఉపాధ్యాయులతో, శాతం ఉత్తీర్ణత పదవ తరగతిలో సాధించే జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా బోరుభద్రను తీర్చిదిద్దరన్నారు. ముఖ్యంగా తీర ప్రాంత గ్రామాలకు రహదారులు, గరీబుల గెడ్డ వంతెన, బీసీ హాస్టల్ ఆయన కృషి వల్ల కృషి వల్లే మంజూరు అయ్యాయి అని అన్నారు. ఆయన గుర్తింపుగా ప్రతి ఏడాది 10వ తరగతిలో క్లాస్ ఫస్ట్ విద్యార్థికి 5000 రూపాయలు, ద్వితీయ స్థానం 3000 రూపాయలు, తృతీయ స్థానం 2000 రూపాయలు ప్రతిభా పురస్కారాలు ఇవ్వనునట్లు ఆయన మనవడు, జాతీయ బీసీ సంఘంప్రధాన కార్యదర్శి, జేఎన్టీయూ విజయనగరం సిండికేట్ నెంబర్ డాక్టర్ రాజేష్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం లక్ష్మయ్య, ఎంపీటీసీ చింతాడ.జయ చిన్నారావు, గ్రామ పెద్దలు చింతాడ దిలీప్ కుమార్, వజ్జ ప్రభాకర్, అప్పిని వెంకటేష్, ముద్దపు రమణమూర్తి, వల్లభ వసంతరావు, ఆరంగి రామారావు, బుసకల సీతారామ్, అనంద్, కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - టెక్కలి : 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం ఆవరణలో జనసేన శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన లక్ష్యంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎందరో మహానుభావుల త్యాగం వలన లభించిన ఈ స్వాతంత్ర్య ఫలాలను దేశంలోని ప్రతి ఒక్కరికి చేరే విధంగా ప్రతి ఒక్కరూ ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని నాలుగు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

నేటికీ స్వాతంత్ర ఫలాలు కొందరి చేతుల్లోనే

సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్వతంత్రం వచ్చి 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నప్పటికీ ఎందరో త్యాగాలతో సాధించుకున్న స్వతంత్ర ఫలాలు నేటికి కొన్ని కార్పొరేట్ శక్తులు చేతుల్లోనే ఉన్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అన్నారు. స్వతంత్ర దినోత్సవం పురస్కరించు కొని గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని వెంకటరమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల దొరల పాలన నుంచి దేశ ప్రజలకు విముక్తి కలిగించేందుకు అందరూ ప్రాణ త్యాగాలతో స్వతంత్రాన్ని సాధించుకున్నామని, పాలకుల నిర్లక్ష్యంతో దేశ సంపద కార్పొరేట్‌ల చేతుల్లోనే మగ్గుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని దీనంతటికి కారణం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వమే అన్నారు. దేశ రాజ్యాంగాన్ని కూడా మార్చేందుకు మోడీ ప్రభుత్వం పూనుకుంటుందని ఇది ముమ్మాటికి ముప్పే అన్నారు. స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తితో దేశ రక్షణకు ప్రతి ఒక్కరూ పోరాటాలకు సిద్ధం కావాలని జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.యుగంధర్, శ్రీకాకుళం నగర కార్యదర్శి, సహాయ కార్యదర్శి డోల శంకరరావు, కొమర భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అధికారిని ప్రేమలతకు ఉత్తమ ప్రతిభా అవార్డు

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు మండల ఉపాధిహామీ ఏపీవో ఎన్.ప్రేమలతకు స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉత్తమ అధికారిని అవార్డును రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చంనాయుడు జిల్లా కలెక్టర్ స్వప్నిక చేతుల మీదుగా అందుకున్నారు. లక్ష్యానికి మించి ఉపాధి హామీ పనులు చేపట్టి కూలీలకు పనులు కల్పించినందుకు ఏపివో ప్రేమలతకు ఈ అవార్డు దక్కింది.

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవటం మన కర్తవ్యం

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన ఎంతోమంది స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవటం మన అందరి కర్తవ్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా స్థానిక సామాజిక ప్రభుత్వాసుపత్రిలో ఆయన జాతీయ జెండా అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మన పెద్దలు ఎన్నో త్యాగాలు చేసి, వారి ప్రాణాలు అర్పించటం వలన ఈ రోజు మనందరం స్వేఛ్ఛా స్వాతంత్ర్యంలో వున్నామని తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే, రమణమూర్తి ప్రశంసా పత్రాలుతో బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండెంటెంట్, డా.జయశ్రీ, ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారి డా.ఊడి సంతోష్, సీనియర్ అసిస్టెంట్, రమణమూర్తి, వైద్యులు, సిబ్బందితో పాటు మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, టిడిపి ప్రతినిధులు, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, శిమ్మ చంద్రశేఖర్, బోయిన సతీష్, ముంగి విజయ్‌కుమార్, రోణంకి కృష్ణంనాయుడు, భైరి భాస్కరరావు, అడపా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర వస్తువులందించిన 'ఈశ్వర్ ఛారిటిబుల్ ట్రస్ట్'

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక జూనియర్ మెజిస్ట్రేట్ కోర్టు కూడలిలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా ఈశ్వర్ ఛారిటబుల్ ట్రస్ట్ సుమారు 80 మంది పేదలకు నిత్యావసర వస్తువులు, వస్త్రాలు అందచేశారు. ముందుగా కూడలి ప్రాంగణంలో వున్న జాతిపిత, మహాత్మాగాంధీ విగ్రహానికి జూనియర్ మెజిస్ట్రేట్ కోర్టు, మెజిస్ట్రేట్, హరిప్రియ, ప్రభుత్వాసుపత్రి, రిటైర్డ్ సూపరెండెంట్, డా.ఎన్.పద్మావతి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం మెజిస్ట్రేట్, హరిప్రియ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఈశ్వర్ ఛారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం గ్రూప్ సభ్యుల సహకారంతో ట్రస్ట్ అధ్యక్షులు, మార్పు విజయ్‌కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణారావు, పూన్న రంగనాధ్, సదాశివుని కృష్ణ, పూన్న సోమేశ్వరరావు, చలివేంద్రం గ్రూప్ సభ్యులు, దండి భాస్కరరావు, సాసుపల్లి కృష్ణబాబు, బోయిన పకీర్, అంధవరపు హరి, పొట్నూరు క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందుకున్న రౌతు సుమతిమోహనరావు

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా వ్యవసాయం, సహకారశాఖ, మార్కెటింగ్, పశసంవర్ధక శాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖల మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, కలెక్టర్ అండ్ జిల్లామేజిస్ట్రేట్ స్వప్నిల్ దిన్‌కర్ పుండ్కర్, ఐఏఎస్ వారి చేతుల మీదుగా ఉత్తమ సామాజిక సేవా కార్యకార్యకర్త అవార్డును ప్రశంసా పత్రంతో అందుకున్న దబ్బపాడు గ్రామానికి చెందిన రౌతు సుమతి మోహనరావు మొక్కలు నాటడం, రక్తదానం చేయడం అవగాహన కల్పించడం మై భారత్ పోర్టల్ రిజిస్ట్రేషన్ రెడ్ క్రాస్ ద్వారా సైకిల్ ర్యాలీ స్వచ్ఛభారత్ కార్యక్రమాలు ఓటరు అవగాహన కార్యక్రమాలు హర్‌ఘర్ తిరంగ మొదలగు కార్యక్రమాలు నిర్వహించడం వలన నాయొక్క సేవలను గుర్తించడం జరిగింది.

మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా

విశాలాంధ్ర - పలాస : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొవాలని, వారి బాటలో పయనించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలాస తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆమె జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన కోసం మన దేశం కోసం అహర్నిశలు శ్రమించి స్వాతంత్ర్య సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి బాటలో పయనిద్దామని, వారి లాగే భావితరాలకు స్ఫూర్తిగా నిలుద్దామని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడంలో సమరయోదులు ఎంతో కృషి చేశారని, ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు.స్వాతంత్ర సంగ్రామంలో మనకంటూ ఒక స్థానాన్ని పదిలపర్చారని అన్నారు. ఇలాంటి మహనీయుల జీవిత విశేసాలను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి ఫలాలను సాధించాలన్నారు. కార్యక్రమంలోఆర్డీవో భరత్‌నాయిక్, తహశీల్దార్ సత్యం, ఎస్.ఐ పారి నాయుడు, టీడీపీ నాయకులు వజ్జ బాబూరావు, సప్ప నవీన్, పీరుకట్ల విఠల్, కొరికాన శంకర్ పాల్గొన్నారు.

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్రం వచ్చిందనిఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అంపోలు సబ్‌జైలులో, పాలిటెక్నిక్ కళాశాల, తన భవనం వద్ద గురువారం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భావనతో ప్రతీ ఒక్కరూ మెలిగి దేశభక్తిని పెంపొందిం చుకొని, స్వేచ్ఛ స్వతంత్రాలను అందించిన సమర యోధులను గుర్తు చేసుకుని, వారి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. వాస్తవానికి స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా ఎందరో మహానుభావులు గొప్ప నినాదాలు చేశారని అవన్నీ నేటి యువతకు ఎంతో స్ఫూర్తి కావాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్యాన్నీ సార్వభౌమత్వాన్నీ కాపాడాల్సిన కర్తవ్యం సైనికులది మాత్రమే కాదని ఆ బాధ్యత మన అందరిదని చెప్పారు. భరతమాత దాస్య శృంఖలాలను తెంచేందుకు చరిత్రలో ఎందరో మహ నీయులు తమ జీవితాలను త్యాగం చేశారని చెప్పారు. భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం వివక్షలకు తావులేని సమాజ నిర్మాణమే వారికి మనం అందించే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. అలాగే చౌదరిసత్యన్నారాయణ కాలనీ వద్ద మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే ట్రస్టు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ట్రస్టు ప్రతినిధులు సూర శ్రీనివాసరావును ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఆయన భవనం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలర్ మధుసూదనరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

సీపీఐ నాయకులు చాపర సుందరలాల్

విశాలాంధ్ర - పలాస : మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని దేశాభి వృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సిపిఐ రాష్ట్ర నాయకులు చాపర సుందర్‌లాల్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలో టెక్కలిపట్నం స్ప్రింగ్ పీల్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర కోసం పోరాడిన జీవితాలను, జీవిత చరిత్రలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.హేమసుందరరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వేడుకగా జెండా పండగ ప్రదర్శన

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : అజాధికా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగ జెండా కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు ముఖ్య అతిథిగా జిల్లా అధికారులు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం ఐసిడిఎస్ కార్యాలయం నుంచి 80 అడుగుల రోడ్డు మీదగా ఆర్అండ్బి బంగ్లా నుంచి డచ్ బంగ్లా వరకు భారీ ఎత్తున స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. దీనికి మంత్రి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా అమృత్ మహెూత్సవ్ పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు ప్రాణాలు సైతం తృణ ప్రాయంగా త్యాగం చేసిన ఫలితమే నేటి మన స్వాతంత్ర్యం అని చెప్పారు. ర్యాలీలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. దేశ ఔన్నత్యాన్ని, గొప్ప తనాన్ని, స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని గుర్తు చేస్తూ జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం పట్ల మంత్రి అధికారులను అభినందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, ఐసిడిఎస్ పీడీ బి.శాంతి శ్రీ, సెట్ శ్రీ సీఈఓ ప్రసాద రావు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. భావనపాడులో మత్స్యకారులు హర్ ఘర్ తిరంగా పేరిట సముద్రంలో పడవలపై జాతీయ జెండా చేతభూని వందనం చేశారు. కార్యక్రమంలో మత్స్యకారులు పాల్గొన్నారు.

200 మంది విద్యార్థులకు గొడుగులు పంపిణీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : స్వతంత్ర దినోత్సవం సందర్భంగా లింగూడు పంచాయతీలో గల పాఠశాలలకు సామాజిక కార్య కర్త బైపల్లి మోహన్ రావు తన సొంత నిధులతో 200 మంది విద్యార్థులకు గొడుగులు గురువారము పంపిణీ చేశారు. లింగుడు పంచాయతీలోకల లింగుడు, పాతలింగుడు, ఏం. సున్నాపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన వంతుగా గొడుగులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున గొడుగులు విద్యార్థులకు ఉపయోగపడుతున్న ఉద్దేశంతో పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైబిల్ భాస్కరరావు, స్థానిక గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

సెబ్ సీఐ జైభీంకు అవార్డు

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రం అందుకున్నారు. శ్రీకాకుళం కలకట్రేట్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా జైభీం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జైభీంకు కార్యాలయ సిబ్బంది, స్నేహితులు, వివిధ సంస్థలు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతీ సచివాలయంలో ఫోటోలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - రణస్థలం : మండలం రణస్థలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి సచివాలయంలో ఫొటోలను ఏర్పాటు చేయాలని రణస్థలంలో ఉండే సచివాలయంలో ఫోటోలు లేనందున కూటమి నాయకులు రణస్థలం సచివాలయంలో జనసేన పార్టీ నాయకులు ఎచ్చర్ల నియోజకవర్గం ఇన్చార్జి విశ్వక్సేన్ మరియు సర్పంచ్ బానోజీ నాయుడు, కమిటీ మెంబర్లు ఆధ్వర్యంలో రణస్థలం జనసేన పార్టీ నాయకులు రామారావు మరియు జనసేన పార్టీ కార్యకర్తల ఆర్థిక సహాయంతో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - రణస్థలం : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రణస్థలం మండలం, నెలివాడ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ విష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పల్లా నీలయ్య, అప్పన్న, ఆదినారాయణ, రామప్పాదు, గోపాల్, రమేష్ తదతరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్

నేడు 11 గంటలకు అన్నాక్యాంటీన్ ప్రారంభం

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : శ్రీకాకుళం నగరంలో నిర్మాణంలో ఉన్న అన్నక్యాంటీన్ నిర్మాణ పనులను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్‌తో కలసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పరిధిలో ఏడురోడ్ల జంక్షన్ వద్ద ఒకటి, పాతబస్టాండ్ జంక్షన్‌లో ఒకటి రెండు అన్నా క్యాంటీన్లను శుక్రవారం ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఉదయం 11 గంటలకు అన్నక్యాంటీన్లను వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని పేదోడికి పట్టెడన్నం పెట్టే అన్నక్యాంటీన్లను ప్రారంభిస్తుండడం శుభపరిణామని చెప్పారు. గతంలో తెలుగుదేశం హయాంలో అన్నక్యాంటీన్ల ద్వారా నిత్యం నగర పరిధిలో వేలాది మంది తమ కడుపు నింపుకునే వారని అన్నారు. కేవలం రూ.5కే ఆహారాన్ని పెట్టేవారని తెలిపారు. జగన్ ప్రభుత్వం వీటిని పక్కన పెట్టడంతో శిథిలావస్థకు చేరుకున్నాయని చెప్పారు. అన్న క్యాంటిన్లు రద్దు చేసినా తన ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా 584 రోజుల పాటు ఆహారం అందజేయడం జరిగిందన్నారు. వర్షం వచ్చినా, ఎండలు మండుతున్నా, పండుగలు వచ్చినా ఏనాడూ అన్న క్యాంటీన్‌ను ఆపకుండా ప్రతీరోజూ పేదవాడి ఆకలి తీర్చామని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్లకు పూర్వ వైభవం వచ్చిందని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు.

సమాచార శాఖ ఉద్యోగులకు అవార్డులు

ప్రశంసా పత్రాలు అందజేసిన మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో డివిజనల్ పిఆర్‌ఓగా పని చేస్తున్న ఎన్.రాజు, పౌర సంబంధాల అధికారిగా పని చేస్తున్న ఎస్వి సత్యప్రసాద్ లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన పంద్రాగస్టు కార్యక్రమంలో వీరికి ప్రశంసా పత్రాలను అందజేశారు. అంకిత భావంతో విధి నిర్వహణ, అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను వీరిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ తదితరులు పాల్గొన్నారు. అవార్డు గ్రహీతలు రాజు, సత్య ప్రసాద్ లను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కే. చెన్నకేశవరావు, డిపిఆర్‌ఓ బాలమాన్ సింగ్, డిఐపిఆర్ శాఖలోని పలువురు ఉద్యోగులు అభినందించారు.

టెన్త్ టాపర్స్‌కు క్యాష్ అవార్డ్‌లు అందించిన 'పూర్వ' విద్యార్థులు

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24వ సంవత్సరంలో టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 1979-80వ సంవత్సరంలో ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు క్యాష్ అవార్డులు అందచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పైడి వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 13 మంది విద్యా ర్థులకు మెమెంటో, సర్టిఫికేట్‌తో పాటు శాలువతో సత్కారం చేశారు. ఈ సంధర్భంగా ప్రధానోపాధ్యాయులు, వెంకటరావు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇంతటి మహెూన్నతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నేటి విద్యార్థులకు సన్మానం చేయటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల బ్యాచ్‌కు చెందిన టంకాల అర్జున్, నాయుడు మోహన్, పాగోటి లక్ష్మణరావుతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సాయిశ్రీనివాస్ శర్మ, లక్ష్మణరావు, బి.రాజేంద్రనాయుడు, గణేష్, గణపతిరావు, తులసి, భారతి, ఉమారాణి, సంధ్యారాణి, సుధాకర్ పట్నాయిక్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటి సాధించిన విద్యార్థికి రూ.5వేలు వితరణ

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24వ సంవత్సరంలో పదవ తరగతిలో 572మార్కులు సాధించి, ప్రథమ స్థానంలో నిలిచి, ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థిని, పల్ల శిరీషకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పైడి వెంకటరావు రూ.5,000నగదు బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్, వి.కామేష్, వైస్ ఛైర్మన్, బి.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటిన ఎస్.ఎస్ సేవాసంస్థ

విశాలాంధ్ర - సోంపేట : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోంపేటకు చెందిన ఎస్-ఎస్ సేవా ఫౌండేషన్ తమ దేశభక్తిని చాటుకుంది. సంస్థ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను అనేక మందికి అందించి ర్యాలీ నిర్వహించారు. చిన్నారులకు మిఠాయిలు, పండ్ల రసాలు అందజేశారు. అంతకు ముందు సంస్థ కార్యాలయం వద్దజాతీయ పతాకం ఆవిష్కరించారు.

వాడ వాడలా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బి ఎస్ చక్రవర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రిన్సిపాల్ కె శివ శంకర్ మాట్లాడుతూ మన స్వాతంత్ర్య సమర యోధులు సాధించిన స్వేచ్ఛను ప్రస్తుత యువత సద్వినియోగం చేసుకోని దేశ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలన్నారు, అనంతరం కళాశాలలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు.వేడుకలలో భాగంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు, కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె వేణు,ఎన్ ఎస్ఎస్ పిఓ శ్రీనివాసరావు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

హిరమండలం : 78 వస్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరిగాయి. ప్రతీప్రభుత్వపాఠశాల, ప్రైవేటు పాఠశాల, ప్రభుత్వజూనియర్ కళాశాల, శ్రీ రామే శ్వరి డిగ్రీ కళాశాల, శ్రీ రామా జూనియర్ కళాశాల లో కరస్పాండెట్ రెడ్డి గోపాల్ రావు అధ్యాపకులు తో కలసి మూడు రంగులు జెండా ను ఎగురవేశారు, హిర మండలం మేజర్ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ దేవుదల సుందరమ్మ జెండా ను ఎగురవేశారు. మాజీ పి ఎ సి ఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, ఈఓ వై ఎస్ ఆర్ మూర్తి వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు, తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ బి వెంకట్ రమణ జెండా ను ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ టి మేనక జెండాను ఎగురవేశారు. హిరమండలం ప్రభుత్వ పాఠశాలలో హెచ్ ఏం టి కేశవ రావు మూడు రంగులు జెండాను ఎగూరవేశారు, మిగిలిన ప్రభుత్వపాఠశాల ల్లో కొత్త గా ఎన్నికైన ఎస్ఏంసి చైర్మన్‌లు మూడు రంగులు జెండాను ఎగురవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై జి నారాయణ స్వామి సిబ్బందితో కలిసి జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా స్వాతంత్రము కోసం అసువులు బాసిన ఎందరో దేశ నాయకులును స్మరించు కున్నారు. స్థానిక ప్రేమ సాయి వృద్ధాశ్రమం ప్రాంగణంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆశ్రమ అధ్యక్షులు అందవరపు. అబ్బాయి, గౌరవ అధ్యక్షులు ఏవి సురేష్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అబ్బాయి మాట్లాడుతూ ఆశ్రమం ప్రారంభించి నేటికీ ఏడు సంవత్సరాలు అయ్యా యని, ఆశ్రమ వాసులు ఆధ్యాత్మిక చింతన తోనే ఆనందకరమైన జీవనాన్ని గడపవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కన్వీనర్ చంటి మాస్టారు, ఆశ్రమ కోఆర్డినేటర్ ఎస్ సాయిబాబా, సభ్యులు జోష్యుల గోవింద శర్మ, లంక రామారావు, అప్పల నాయుడు, కె.వి రమణమూర్తి, మేనేజర్ జయరాం ఆశ్రమ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పలాస : 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను గురువారం పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడల మువ్వెన్నెల జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. సూర్యతేజ కళాశాలలో ప్రిన్సిపాల్ పద్మజీ కామేశ్వరరావు, లయన్స్ హాల్ ఆవరణలో లయన్స్ చైర్మన్ హనుమంతు ఎండు దొర, ఎంపిడివో కార్యాలయం వద్ద ఎంపిడివో మెద్ద వైకుంఠరావు, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ బల్ల గిరిబాబు జాతీయ జెండాలు ఎగుర వేశారు. అలాగే మండలంలో గల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాల యాలు, పాఠశాలలు, కళాశాలలు, సచివాలయ కార్యాలయాల ఆవరణలో జాతీయ జెండాలను ఎగుర వేశారు. పలాస జీడిపప్పు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు మల్లా సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చినబాడాం శ్రీసాయి శిరిషా హైస్కూల్‌లో కరస్పాండెంట్ కవిటి భారతి పతాకావిష్కరణ చేశారు. రామక్రిష్ణాపురం వద్ద గల సత్యసాయి విద్యా విహార్ వద్ద మల్లా రామేశ్వరం పతాకా విష్కరణ చేశారు. ప్రగతి భవన్‌లో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బొర బుజ్జి, సింహాచలం, శిష్టి గోపి, హరిలు పాల్గొన్నారు.

మందస : 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దార్ ఎం.కృష్ణమూర్తి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి డొక్కరి దానయ్య, పోలీసుస్టేషన్‌లో ఎస్.ఐ బి.అనిల్‌కుమార్ పతాకావిష్కరణ చేశారు. అలాగే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మందస మెయిన్ రోడ్డులో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకులు ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు సంకోయి శ్రీనివాస్, సుజాత దంపతులు ఆర్థిక సహాయంతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సవర చంద్ర మ్మ, వైస్ ఎంపిపి సీర ప్రసాద్, ఎంపిడివో వి.తిరుమల రావు, ఈ.వో.పి.ఆర్.డి ఎ.రఘుపతి రావు, ఎంఇవోలు ఎం.లక్ష్మణరావు, ఎం.భాస్కర రావు, ఎ.వో రుషేశ్వరరావు, ఆర్.ఐ చిన్నారావు, ఎపివో హరిక్రిష్ణలు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పొందర దుదిష్టి పాత్రో, ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావులు పాల్గొన్నారు

టెక్కలి : మండల పరిధిలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్యాలయాలలో అంగరంగ వైభవంగా జెండాలతో అందంగా అలంకరించి, విద్యార్థులతో దేశభక్తి గీతాలు, పిరమిడ్లు, బహుమతులు, మిఠాయిలు ఇలా వివిధ కార్యక్రమాలు జరిపారు. స్వాతంత్రం దినోత్సవం కోసం పోరాడిన అమరవీరుల గురించి మాట్లాడుతూ వారు త్యాగాలను కొనియాడారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో... మండలంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ సుదర్శన్ దొర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో అనేక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో... మండలంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దిలీప్ చక్రవర్తి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. స్వాతంత్రం కోసం పోరాడిన అమరవీరుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఆర్ఐలు, వీఆర్వోలు, ఏవిఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో... మండలంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ జాతీయ జెండాను ఎగురువేశారు. విద్యార్థులతో దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం ద్విచక్ర వాహనాలతో ర్యాలీ, వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ లక్ష్మీబాయి, ఏవో హెచ్ వి రమణమూర్తి, ఎంఈఓ డి తులసిరావు, డి చిన్నారావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో బి ప్రసాద్, ఎంపీటీసీలు, వెలుగు సిబ్బంది, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్కులర్ కార్యాలయంలో... మండల కేంద్రంలో స్థానిక సర్కిల్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి బాలచందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. విద్యార్థులతో దేశభక్త గీతాలు ఆలపించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐ పైడయ్య, ఎస్సై 2, కానిస్టేబుల్ లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో... మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్కలి సీఐ పైడయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థులతో దేశభక్తి గీతాలు ఆలపించారు.విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబులు, హెూంగార్డులు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక కార్యాలయంలో... మండలంలో స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారులు బి సూర్యారావు, అసిస్టెంట్ అధికారి జే దుర్గారావు కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో దేశభక్తి గీతాలను ఆలపరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బి కార్యాలయంలో... మండలంలో స్థానిక ఆర్అండ్‌బి కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ సత్య నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులతో దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఈ రవికాంత్, జేఈ సతీష్ కుమార్, డీఏవో కే రమేష్ తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు ఆవరణంలో... మండలంలో స్థానిక కోర్ట్ ఆవరణంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫుల్ ఎడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ జ్ శ్రీనివాస్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు జాతీయ పతాకాన్ని గౌరవించాలని, రాజ్యాంగ విలువలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి న్యాయవాదులు సంఘం అధ్యక్షులు డి వివేకానంద, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిలో... మండలంలో స్థానిక జిల్లా ఆసుపత్రిలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బొడ్డేపల్లి సూర్యారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆస్పత్రి సిబ్బందితో దేశభక్తి గీతాలను ఆలపరించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఓ డాక్టర్ హెచ్ అరుణకుమారి, డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ మహారాజ్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయంలో... మండలంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో 78వ స్వాతంత్రం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండాల సుజాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వతంత్రం కోసం పోరాడిన అమరవీరుల గురించి మాట్లాడారు. గ్రామసభ ను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఈవో బి మల్లేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : టెక్కలి మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్యాలయాలు, వివిధ విద్య సంస్థల పాఠశాలలో, కళాశాలలో, అంగరంగ వైభవంగా జండాలతో అందంగా అలంకరించి విద్యార్థులతో దేశభక్తి గీతాలు, పిరమిడ్లు, బహుమతులు, మిఠాయిలు ఇలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

గ్రంథాలయంలో... మండలంలో స్థానిక శాఖా గ్రంథాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ లైబ్రేరియన్ తరిమి వైకుంఠ చేతుల మీదగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం కోసం పోరాడిన అమరవీరుల గురించి వారి త్యాగాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గున్న ప్రసాదరావు, ఆర్టీసీ డిపార్ట్మెంట్ రోకల ప్రసాదరావు, గ్రంథాలయ అధికారిని రూపవతి, పాటకలు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిత్య కళాశాలలో... ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో గురువారం భారత 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కొంచాడా సోమేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యదర్శి ఎల్ ఎల్ నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, రక్షణ దళ సిబ్బంది, విద్యార్థులు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ సోమేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట యోధుల త్యాగాలను స్మరించారు. యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్లు, హెచ్ఓడిలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌విఆర్‌కె కళాశాలలో స్థానిక ఎస్విఆర్కె జూనియర్ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అన్నెపు ఉమా మహేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వేలాదిమంది అమరుల త్యాగాల ద్వారా వచ్చిన ఈ స్వాతంత్ర వేడుకల వేల తాము ఆనందించాల్సిన దానికంటే, దేశ బాధ్యతను గుర్తు చేసుకునే రోజు అని, ఇలాంటి బాధ్యత తనను ఈ స్థానములో నిల బెట్టిందని గుర్తు చేశారు. విద్యార్థులు దేశభక్తి గీతాలతో ఆలపించారు. అనంతరం విద్యార్థులకు సూపరైంటెంట్ ఉమామహేశ్వరరావు బహుమతులను, మిఠాయిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.మోహన్‌రావు, డైరెక్టర్ కె శ్రీనివాసరావు, ఏవో ఎం రమేష్ కుమార్, డైరెక్టర్ ఎల్ మధుబాబు, డైరెక్టర్ డి పాపారావు, కళాశాల అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతి స్కూల్లో... టెక్కలిలో స్థానిక రవీంద్ర భారతి స్కూలులో 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీపాన శీనుబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం కోసం పోరాడిన అమరవీరుల గురించి మాట్లాడుతూ వారి త్యాగాలను కొనియాడారు. అనంతరం విద్యార్థుల దేశభక్తి గీతాలు పాడారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ వి నాగరాజు, స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీఎస్ ... మండలంలో స్థానిక ఎంపీపీ ఎస్ వంశీధర పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ జి సంధ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి వనజకుమారి, ఉపాధ్యాయులు రమేష్, మన్మధరావు, ధనుంజయ్, అంగన్వాడి సిబ్బంది వాణిశ్రీ, విజయ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజి సైనికులు ... మండలంలో స్థానిక యూనియన్ మాజీ సైనికుల కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గోనప సోమేశ్వరరావు చేతుల మీదగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కే మన్మధరావు, జి కృష్ణరావు, పప్పల మాధవరావు, యూనియన్ మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు : స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని పాతపట్నం నియోజకవర్గం బీజేపీ సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు ఆయన స్వగ్రామమైన సరాలి లో తిరంగా యాత్ర నిర్వహించారు. జాతీయ జెండాలు చేతబట్టి గ్రామంలో భారీ ర్యాలీ చేశారు. దేశభక్తి గీతాలు, నినాదాలతో జాతీయ స్ఫూర్తి ని నింపారు. గ్రామంలోని మహనీయుడు అంబేద్కర్ విగ్రహం వద్ద, సిరిపురం తేజేశ్వరరావు తల్లిదండ్రులు దివంగత సిరిపురం అప్పలస్వామి మాస్టారు, రమణమ్మ దంపతుల స్మారకార్థం నిర్మించిన గ్రంథాలయం ప్రాంగణం లో జాతీయ జెండాల వద్ద వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడాల షణ్ముఖరావు, ఇతర పెద్దలు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : గణతంత్ర దినోత్సవ సందర్భంగా సంతబొమ్మాళి మండలంలో వాడవాడల ఘనంగా గణతంత్ర దినోత్సవాలు జరిగాయి. ఇందులో భాగంగా, ఇందులో భాగంగా బోరుభద్ర, సంతబొమ్మాళి, పాతమఘ వరం, దండుగోపాలపురం, నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో త్రివర్ణ జెండాలను ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద జెడ్ పిటీసీ పాల వసంతరెడ్డి, సూరాడవానిపేట, నౌపడ, దేపల్లెవాని పేట, ఎం సున్నపల్లి, సంతబొమ్మాళి ఎంపీ యూపీ, మరువాడ, పాఠశాల తో పటు పలుచోట్ల త్రివర్ణ పతకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, ఆయా నిర్వా హకులు దేపల్లి నాగరాజు, దేపల్లి అప్పలస్వామి, బైపల్లి మోహన్ రావు, బైపల్లి భాస్కరరావు, బరాటం కామరాజు, పాగోటి రామ కృష్ణ, కోట చైతన్య తో పాటు ప్రజాప్రతి నిధులు పాఠశాల కమిటీ చైర్మన్ ల చేతులమీదుగా బహుమతులను అందజేశారు ఆయా కార్యక్రమాల్లో ఆయా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, ఆయా పంచాయతీకి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్ : పౌరులందరూ దేశభక్తి, జాతీయ భావంతో మెలిగి భారతదేశ సమగ్ర సార్వభౌత్వాన్ని చాటాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే శంకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలమే ఈ స్వతంత్రయమని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబు లేషు, వార్డు ఇన్చార్జులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్ : స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు మరువలేనివని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం కిష్టప్పపేటలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సచివాలయంలో సర్పంచ్ సత్యవతి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ బ్రిటిష్ వారి దాస్య సంకెళ్ల నుంచి భారతావని విముక్తి చేసిన ఆనాటి పోరాటయోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్ : ఎందరో త్యాగధనుల కృషి ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని టీడీపీ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు స్వాతిశంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలంలోని క్రిష్టప్పపేట ఎంపీయుపీ పాఠశాలలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని గురువారం స్వాతిశంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యవతి, ప్రధానోపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ పాఠశాలలో...రూరల్ మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని గురువారం స్వాతిశంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరందరూ ఉత్తమమైన పౌరులుగా మెలిగిన నాడే మహనీయుల త్యాగాలకు అర్థం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొండు ఆదిత్యానాయుడు పాల్గొన్నారు

రణస్థలం : స్థానిక ఎంఎల్ఏ, ఎన్ఈఆర్ స్కూల్ఆఫ్ ఎక్సలెన్స్ చైర్మన్ నడుకుదిటి ఈశ్వరరావు, అతిథిగా మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. ఎన్. రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం, విద్యార్థి మండలి ప్రమాణ స్వీకారం చేయగా, ఉత్సాహభరితమైన ఇన్వెస్టిట్యూర్ వేడుకలు జరిగాయి. స్కూల్ డైరెక్టర్ నడుకుదిటి తేజ విద్యార్థులకు ప్రోత్సాహమిచ్చి, నాయకత్వ లక్షణాలను మెరుగుపర్చుకునేందుకు ప్రేరేపించారు. ప్రిన్సిపాల్ ఉర్మిళా దీక్షిత్ ఎన్.ఇ.ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో చదివి పిల్లలకు ప్రకాశవంతమైన భవిష్యత్తు వాగ్దానం చేశారు.

పలాస : 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం కాశీబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాయుడు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ వేడుకల్లో పలాస ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు మేఘనను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మేఘన మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబం నుంచి ఉన్నత చదువులు చదివి వైద్యురాలిగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని, విద్యార్థులు కూడా తనలాగ ఎదగాలని ఆకాంక్షించారు. తన కుమార్తెను కార్పొరేట్ స్కూల్‌లో చదివించే స్థోమత ఉన్నా ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నానని గుర్తు చేశారు. నాయకులు చెప్పే సూక్తులు విద్యార్థులు పాటించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జలుమూరు : మండలం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని జిల్లా ప్రాదేశిక సభ్యురాలు మెండ విజయశాంతి రాంబాబు ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని మండల అధ్యక్షులు వాన గోపి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్రం సంపాదన కోసం పోరాడిన మహా నేతల గురించి ఎంపీపీ జడ్పిటిసి తాసిల్దార్ జి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో పి ఉమా మహేశ్వరరావు, తన సందేశాన్ని అందజేశారు. కేజీబీవీ విద్యార్థినులు దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు టి మురళీకృష్ణ, పలువురు వైసిపి నేతలు టిడిపి నేతలు ఇరు కార్యాలయ అధికారులు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో పశు వైద్య కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల పలు కార్యాలయాల్లో అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించి పిల్లలకు మిఠాయి పంపిణీ చేపట్టారు.

జలుమూరు : మండల కేంద్రం సారవకోట వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు మండల పరిషత్ మరియు తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని మండల అధ్యక్షులు చిన్నాల కుర్మినాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భావితరాల జీవితాలకు మన స్వాతంత్ర ఫలాలు అందించాలని అలాగే వారిలో స్వాతంత్ర్య సంపాదన కోసం పోరాడిన వీరుల త్యాగాలు గుర్తు చేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే విజయలక్ష్మి ఎంపీడీవో రాంబాబు మండల విద్యాశాఖ అధికారి మద్దు వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు గుణుపూర్ రామారావు, స్థానిక సర్పంచ్ కే శంకర్రావు, వైద్యాధికారిణి సౌమ్య, కార్యదర్శి పంచ రెడ్డి సింహాచలం, ముఖ్య నేతలు కత్తిరి వెంకటరమణ, ఇప్పిలి ఆంజనేయ ప్రసాదు పలు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

కాశీబుగ్గ : భారతీయులకు బానిస బ్రతుకుల నుండి విముక్తి చేసేందుకు దేశంలో ఎంతో మంది పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించారని వారి త్యాగాలు మరువలేనివని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ పైల జవహర్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్థానిక వి.కణితీస్ ప్రభుత్వ ఐటిఐలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో, శ్రీకాకుళం జిల్లా పాత్ర ఎంతో ఉందని, ఈ జిల్లాకు సంబంధించి గరిమెళ్ళ నుండి మార్పు పద్మనాభం, రాధాశ్యామ్ వరకు అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొని, ప్రజలను స్వాతంత్ర్య సమరం వైపు నడిపించారని అన్నారు. అటువంటి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు భవిష్యత్ తరాలు మరిచిపోయే పరిస్థితులు కనబడుతున్నాయని, ఇదే పరిస్థితి కొనసాగితే మరో పదేళ్ల తరువాత స్వాతంత్ర్య దినోత్సవం అంటే తెలియని పరిస్థితి నెలకొంటుందని అన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది కె.రవికుమార్, శ్రీదేవి, చౌదరి, జగన్మోహిని, ఆర్.దామోదర్ పాల్గొన్నారు.

టెక్కలి : మండలంలో టిడిపి కార్యాలయంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు బాగాది శేషగిరి రావు చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరుల గురించి కొనియాడారు. మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఆస్పత్రిలో టిడిపి తరఫున రెండు వీల్ చైర్లను ఆస్పత్రి అధికారి డాక్టర్ సూర్యారావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోళ్ల లవకుమార్, హనుమంతు రామకృష్ణ, దల్లి ప్రసాద్ రెడ్డి, కోళ్ల కామేష్, కిరణ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సోంపేట : సోంపేట పట్టణంతో పాటు మండలంలో అనేక చోట్ల గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మువ్వెన్నల జెండాలు రెపరెపలాడాయి. సోంపేట కోర్టు ఆవరణలో శ్రీకాకుళం ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి సోంపేట 6వ అదనపు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి సోంపేట కోర్టు ఆవరణలో జాతీయ పతాకం ఎగురవేశారు. కోర్టుల సిబ్బంది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో

తహ శీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆర్.అప్పలస్వామి జాతీయ పతాకాన్ని ఎగుంవేశారు. కార్యాలయ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ వద్ద:

పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సోంపేట ఎస్సైతో పాటు సిబ్బంది ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో:

సోంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బి.రమణమూర్తి జాతీయ పతాకం ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 3
శ్రీకాకుళం
శుక్రవారం 16, ఆగస్టు 2024

మంత్రి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న టెక్కలి డిపో మేనేజర్



విశాలాంధ్ర - టెక్కలి : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రకటించిన ఉత్తమ సేవా పురస్కారాల్లో టెక్కలి డిపో మేనేజర్ యన్ శ్రీనివాసరావు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. స్వతంత్ర వేడుకల సందర్భంగా గురువారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రమును అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవా పురస్కారంతో తనపై మరింత భారం పెరిగిందన్నారు. ఈ పురస్కారం పట్ల అసిస్టెంట్ మేనేజర్, అసోసియేషన్ ప్రతినిధులు డిపో మేనేజర్ కి అభినందనలు తెలిపారు.

ఉత్తమ గ్రంధాలయాధికారిగా 'ఛాయారతన్'

విశాలాంధ్ర - నరసన్నపేట : జిల్లాలోని ఉత్తమ గ్రంధాలయ అధికారిగా ఎన్.ఛాయారతన్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సంధర్భంగా శ్రీకాకుళంలోని జిల్లా కలెక్టర్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంజూరు చేసిన ప్రశంసా పత్రాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కింజరాపు అచ్చెన్నాయుడు గ్రంధాలయ అధికారి, ఛాయారతన్‌కు అందచేశారు. అలాగే స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్ధార్‌గా విధులు నిర్వహిస్తున్న డి.రామకృష్ణకు వ్యవసాయ శాఖామంత్రి, అచ్చెన్నాయుడు ప్రశంసా పత్రాన్ని అందచేశారు. జిల్లా స్థాయిలో ఉత్తమ సేవలందించిన ఛాయారతన్‌కు, డి.రామకృష్ణకు ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అభినందనలు తెలియచేశారు.

జీ తెలుగులో మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి' ప్రేమలు

విశాలాంధ్ర/శ్రీకాకుళం : శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'ని ఆగస్ట్ 18వ తేది మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుందనీ సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. సరికొత్త సినిమాలతో అలరించే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమా ప్రేమలుని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించేందుకు సిద్ధమైందన్నారు. నస్లెన్ కె గఫూర్, మమితా బైజు నటించిన ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఆగస్టు 18 సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందన్నాన్నారు. జీ తెలుగు ఇటీవల ఆదోనిలో ప్రముఖ నటీనటులతో శ్రావణమాసం ప్రత్యేక కార్యక్రమం 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించిందన్నారు. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న జాబిల్లికోసం ఆకాశమల్లే, మా అన్నయ్య సీరియల్స్ నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారన్నారు.

హెచ్ఆర్ మేనేజర్‌కు ప్రతిపా పురస్కారం పట్ల సిబ్బంది హర్షం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : డ్వామా కార్యాలయంలో హెచ్ఆర్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.శ్రావణ్ కుమార్‌కు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో మంత్రి కే.అచ్చెన్నాయుడు, కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. దీంతోపాటు ఏపీవో ప్రేమ లత టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ పాండే లకు కూడా ప్రతిభా పురస్కారాలను అందజేశారు. వీరికి పురస్కారాలు లభించడం పట్ల జిల్లా కార్యాలయ సిబ్బంది సిబ్బందితోపాటు డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు, జిల్లా ఉపాధి హామీ పథకం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

స్వాతంత్ర్య స్ఫూర్తితో మెలగాలి : గంజి ఆర్ ఎజ్రా

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : బ్రిటీష్ వారి పాలన నుంచి భారతావనికి విముక్తి కలిగించేందుకు ఎందరో మహనీయులు త్యాగాలు చేశారని, వారి స్ఫూర్తితో నేటి యువత, విద్యార్థులు మెలగాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గంజి ఆర్ ఎజ్రా అన్నారు. నగరంలోని పెద్దరెల్లివీధిలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా ఎస్సీ, ఎస్టీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌కమిటీ చైర్మన్ అరుగుల భాస్కరరావుతో కలసి గంజి ఆర్ ఎజ్రా జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎజ్రా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలతో పాటు అట్టడుగున ఉన్న వారికి స్వాతంత్య ఫలాలు అందిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు అని చెప్పారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, విద్యాసామగ్రిని అందజేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గురుగుబిల్లి వెంకటరావు, ఇందువ సంఘంనాయుడు, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పిన్నింటి అప్పన్న, కార్యవర్గ సభ్యులు కె.ఎన్ మూర్తి, అరుగుల కుమార్, నందేష్, పడాల కృష్ణారావు (బాల), గణపతి, బమ్మిడి వేణుగోపాల్, ఆకుల మాధవ, తిర్లంగి రామకృష్ణ, ఆర్ ప్రసాదరావు, ఆకుల కృష్ణ, చంద్రమోహన్, బలగ మోహన్, బాలకృష్ణతో పాటు నాయకులు జలగడుల జగన్, అర్జి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సిఐఎస్ఎఫ్ జవాన్ దుర్మరణం

విశాలాంధ్ర - ఆమదాలవలస : అలికాం బత్తిలి రోడ్డుపై దివంజి పేట వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని సి ఐఎస్ఎఫ్ జవాన్ పేడాడ రాము (35) అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్నారు. ఈ యన స్వగ్రామం కొత్తూరు దరి కలిగాం. ఈయనకు భార్య పార్వ తి ఇరువురు కుమారులు ఉన్నా రు. బుధవారం సాయంత్రం గ్రా మం కలిగాం వెళ్తున్న రాము ది వంజి పేట వద్ద మలుపు తిరిగే సమయంలో ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందారు. శ్రావణమాసం పూజ కోసం సా మాగ్రి కొనుగోలు చేసి ఇంటికి బైక్ పై వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఇది ప్రమాదకర మలు పు కావడంతో తరచూ యాక్సి డెంట్లు జరుగుతూ ఉంటాయి. ఆముదాలవలస ఎస్ఐ వెంకటేష్ ఘట్నా స్థలానికి చేరుకొని వివ రాలు సేకరించారు. మృతుని బంధువులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని జగతి, ముత్యాలపేట, ఇద్ది వాని పాలెం గ్రామాలలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగతి గ్రామానికి చెందిన విశ్రాంత డి.ఎస్.పి ఎస్ వి వి ప్రసాద్ రావు తన తల్లి దండ్రులు, శమల్ల భాను మతి సీతారాములు, సోదరుడు శమల్ల శంకర్రావు జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ మేరకు గురువారం 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత డి.ఎస్.పి శమల్ల ప్రసాద్ రావు పాఠశాల టాపర్స్ గా నిలిచిన లండ కృష్ణ 2 వేల5 వందల రూపాయలు,ఇద్ది.నీలిమ 15వందలు రూపాయలు,జోగి .ఆనంద్ వెయ్యి రూపాయలు నగదును విశ్రాంత డిఎస్పి ప్రసాద్ రావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అలాగే జగతి,ముత్యాల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని 10వ తరగతిలో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన ప్రధమ,ద్వితీయ,తృతీయ విద్యార్థులకు ఒక్కొక్క పాఠశాలకు 10 వేల రూపాయలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది పదవ తరగతిలో టాపర్స్ గా నిలిచే మొదటి ముగ్గురికి ఈ విధంగానే నగదు బహుమతి అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాద్,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, స్థల దాత పూడి వెంకటేశ్వరరావు,కూటమి నాయకులు పూడి ప్రవీణ్, భావన సీతారామ్మూర్తి, దిక్కల బాబురావు, తమరాల హరనాథ్, పిరియా జోగయ్య, భావన కామేష్, బార్ల జగన్నాథం, జగతి హెూమియో వైద్యులు దుర్గాప్రసాద్ పట్నాయక్, హెచ్ఎంలు ఎంవి రమణమూర్తి, మురళి ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ సేవలకు ప్రశంసా పత్రం

విశాలాంధ్ర - కవిటి : అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విశిష్ట సేవలు అందించినందుకు గాను పి కే ప్రవీణ్ కుమార్ కు ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మంత్రి అచెన్నానాయుడు చేతుల మీదుగా ప్రవీణ్ కుమార్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అంకిత భావంతో విధి నిర్వహణ, విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా విశిష్ట సేవలు అందించినందుకు గాను ప్రశంస పత్రాన్ని అందజేసినట్లు ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్,ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రాహి, ఈవో వీరభద్రస్వామి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అభినందనలు తెలియజేశారు.

ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : వాడ వాడల 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కవిటి తహసిల్దార్ కార్యాలయం వద్ద, ప్రగడపుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,కవిటి జిల్లా పరిషత్ ఒరియా ఉన్నత పాఠశాల, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాలం అశోక్ జెండా వందనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ బి.మురళీమోహన్, డిప్యూటీ తహసిల్దార్ పి రామచంద్రరావు, ఎస్సై కే రాము, సీనియర్ సహాయకులు రమణమూర్తి,వీఆర్వోలు,రెవెన్యూ సిబ్బంది,డీలర్లు తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంఎల్సి నర్తు రామారావు స్థానిక ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ ధనుంజయ మజ్జి,ఈఓపిఆర్డి శివాజీ పాణిగ్రహి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వివిధ సచివాలయాల వద్ద వివిధ గ్రామాల సర్పంచ్లు జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై కే.రాము జాతీయ జెండాను ఎగరవేశారు. మండలంలో పలు పాఠశాలలో, సచివాలయాలలో విశ్రాంతి డిఎస్పి ఎస్ వి వి ప్రసాద్ రావు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జగతి బి వి కే పాఠశాల వద్ద భావన సీతారామమూర్తి నాయుడు అధ్యక్షతన జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవానికి పాఠశాల పూర్వ విద్యార్థి బి రమేష్ పతకవిష్కరణ గావించారు. విశ్రాంత డిఎస్పి ఎస్వీఎస్ ప్రసాద్ వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడి వరప్రసాదరావు,పాఠశాల కరస్పాండెంట్ పి.జానక రామయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. మాణిక్యపురం అమృత సరోవర్ ట్యాంకుల వద్ద ఎన్ఆర్ఈజీఎస్ జాతీయ జెండా ఎగరవేశారు. కవిటి కళ్యాణి విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ లోల రాజేష్ జెండా ఎగరవేశారు. క్రీడ పోటీలు వ్యాసరచన వక్తృత్వపు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు చేశారు. కవిటి విద్యాసంస్థలలో కరస్పాండెంట్ బివివి ప్రసాద్ రావు జెండా ఎగరవేశారు .మండలంలోని చిన్న కర్రివానిపాలెం, బట్టివాని పాలెం తదితర గ్రామాలలో పంద్రాగస్టు వేడుకల్లో విశ్రాంత డిఎస్పి ఎస్‌వివి ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పంద్రాగస్టు సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటీలు, వ్యాసరచన,వకృత్వ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, మిఠాయిలు అందజేశారు. కవిటి ఉషోదయ యువజన సంఘం భవనం వద్ద స్వతంత్ర దినోత్సవం పురస్కరించని జాతీయ జెండాను ఉషోదయ యువజన సంఘం గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు బి చిట్టిబాబు,పాండవ చంద్రశేఖర్ జెండా ఎగరవేశారు.

ఇచ్ఛాపురం : వేల మంది ప్రాణ త్యాగాలతో సంపాదించుకున్న స్వాతంత్ర్యం చాలా గొప్పదని, 78ఏళ్ళ స్వాతంత్ర్య భారతంలో నేటికీ కుల మతాల చిచ్చులతో అణచివేతలతో చాలా మంది ఇబ్బందులు పడాల్సి వస్తుండటం విచారకరమని జూనియర్ సివిల్ జడ్జి పి. పరేష్‌కుమార్ అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. రమణయ్య అధ్యక్షత వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతు హక్కులతో పాటు బాధ్యతలను సమర్ధంగా నిర్వర్తించగల్గినప్పుడే స్వాతంత్ర్య భారతానికి సార్ధకత కల్గుతుందని అన్నారు. భారతీయులకు దక్కిన స్వేచ్ఛను ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మండల రెవిన్యూ కార్యాలయంలో తహశిల్దార్ ఎన్. వెంకటరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్పీపి బోర పుష్ప, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఛెయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మిలతో పాటు పోలీస్ స్టేషన్లు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో పతాకావిష్కరణను ఆయా విభాగాల అధిపతులు జరిపారు. జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సి.ఈ.ఓ జోహర్‌ఖాన్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు చేపట్టారు. రవీంద్ర భారతి పాఠశాలలో ప్రిన్సిపల్ కన్నంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ పి. దేవేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు చిన్న నాటి జాతీయభావాన్ని అలవర్చుకుని తోటి వారి పట్ల స్నేహభావాన్ని కల్గివుండాలని అన్నారు. ఏ.పి మోడల్ స్కూల్ లో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ తిప్పన ధుర్యోధన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 78 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఇండియన్ ఆర్మీ విశ్రాంత కెప్టెన్ సుమన్ 200 మంది క్రీడాకారులకు జాతీయ జెండాలు, స్వీట్స్ డ్రింక్స్ అందించి సంతోషాన్ని పంచుకున్నారు.

తహశిల్దార్ అభినందన : స్థానిక మండల రెవిన్యూ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న గిన్ని కోందదరావు ప్రతిభా పురస్కారాన్ని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు చేతుల మీదుగా అందుకున్నారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో విశిష్ట సేవలు అందించినందుకు గాను జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో అవార్డు అందుకున్నారు. అతన్ని స్థానిక తహశిల్దార్ ఎన్. వెంకట్రావ్, ఉపతహశిల్దార్ శ్రీహరిలతో పాటు సిబ్బంది అభినందించారు.

శ్రీకాకుళం : 78 వ స్వతంత్ర దినోత్సవలో భాగంగ స్థానిక తెలుగు బాప్టిస్ట్ ఆలయంలో గురువారం సంఘ ప్రెసిడెంట్ ఎం.ఆనంద రత్నకుమార్ ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఎగుర వేసి ఘనంగా స్వతంత్రదినోత్సవ వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఎందరో మహాను భావులత్యాగ ఫలమే నేటి స్వతంత్ర దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి మరియు చింతవలస అనుబంధ సంఘ కాపరులు రెవరెండ్ ఆర్ అశోక్ కుమార్ మరియు జీ కిరణ్ వాక్య సందేశం అందించగా సంఘకాపరులు దేశంకోసం ప్రార్థనలు చేసి ఉన్నారు. స్థానిక సంఘ యవనస్తులు స్త్రీల సమాజం వారు ప్రత్యేక పాటలు ఆలపించి ఉన్నారు మరియు సంఘ పెద్దలు సీనియర్ సిటిజన్స్ సంఘ విశ్వాసులు సుమారు 80 మంది ఈ జెండా ఆవిష్కరణ లో పాల్గొన్నారు.

ఆమదాలవలస : భావి భారతానికి గుణాత్మక విద్య మేధో సంపత్తి అవసరాన్ని గుర్తెర గాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ము నిసిపల్ కార్యాలయంలో జాతీ య పతాకం ఆవిష్కరణ, గౌరవ వందనం సమర్పణలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల ఉనికి కోసం జనాభా పెరుగుదల అత్యంత ఆవశ్యమని తెలిపారు. కార్యక్రమంలో తొలిగా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి జోహారులర్పించారు. అనంతరం హర్ ఘర్ తిరం గా సంతకాల సేకరణ, ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనరు, టి.పి.ఎస్, ఏ.ఈ నాయకులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో... ఆమదాలవలస జూనియర్ సివిల్ చేర్చుకో ఆవరణలో జడ్జ్ ఎస్ మని ముప్పన్నెల పథకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశా రు. ఈ సందర్భంగా మాట్లాడు తూ స్వాతంత్ర్య ఫలాలు అంద రికీ సమపాల్లో అందాలని తెలి పారు. బార్ అసోసియేషన్ అధ్య క్షులు విజయలక్ష్మి ఆధ్వర్యంలో జూనియర్ సీనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో.... ఈ కార్యాలయంలో జడ్పిటిసి బెండి గోవిందరావు వైస్ ఎంపీపీలు జండా వందనం చేశారు. పాఠశాల విద్యార్థులు వందన సమర్పణ కావించగా గోవింద రావు మాట్లాడుతూ ఎందరో మహనీయుల కృషి ఫలితమే ఈ స్వాతంత్ర్యం అన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో వాసుదేవ రావు కిరణ్, ఎంఈఓ రాజు సిబ్బంది ఉన్నారు. వివిధ కార్యా లయాలు పాఠశాలలో త్రివర్ణ పతాకాలు ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చీమలవలసలో సరస్వతీ దేవి విగ్రహాన్ని యువత పాఠశాలలో నిర్మించి ప్రారంభిం చారు. వంజంగి పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందించా రు. యస్ టీ వాడ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి సైకిల్ బహుకరించారు తెలుగు మ్యాథమెటిక్స్ లో మార్కులు సాధించిన 13 మందికి వెయ్యి రూపాయలు చొప్పున ఆయా మాస్టర్లు అందించారు. ఈ కార్య క్రమంలో వన్ అండ్ ఉదయ్ కుమార్, సోమరాజు తేజేశ్వ రరావు, పాఠశాలల మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యాయులు విద్యార్థులు అభిమానులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : సామాజిక బాధ్యతతో ముందుకు సాగితే స్వాతంత్ర్య ఫలాలను పరిరక్షించుకోగలమని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. వర్సిటీలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆమె మాట్లాడారు. రైతులు, యువతే దేశ సంపదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి. అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, డాక్టర్ ఎం. అనూరాధ తదితరులు పాల్గొన్నారు. వర్సిటీలోని 21 మంది బోధనేతర సిబ్బందికి ఉత్తమ ఉద్యోగ అవార్డులను, ప్రశంసాపత్రాలను, నగదు బహుమతిని అందజేశారు. వేడుకల్లో భాగంగా ప్రదర్శించిన జానపద, సాంస్కృతిక నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. ట్రిపుల్ ఐటీ అధ్యాపకుల 3కే వాక్ థన్- ఆర్జీయుకేటీ పరిధిలోని శ్రీకాకుళం క్యాంపస్లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం 3కే వాక్ థన్ నిర్వహించారు. క్యాంపస్ నుంచి ఎచ్చెర్లలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల వరకు 500 మంది విద్యార్థులతో భరతమాతకు వందనం అంటూ ర్యాలీ తీశారు. అనంతరం క్యాంపస్లో డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీజీడీ బాలాజీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏవో ముని రామకృష్ణ, డీన్లు కొర్ల మోహన్ కృష్ణ చౌదరి, గేదెల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పెద్దింటి వ కుందరావు, పీవోలు వి. సింహాచలం, జి.ఈశ్వరరావు, బి.శ్రీధర్, ఆర్.శ్రీనివాసరావు, పీడీలు దిలీప్, కృష్ణంరాజు పాల్గొన్నారు. మండలం అల్లినగరం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎచ్చెర్లలోని సాయుధ పోలీసు కార్యాలయం ఆవరణలో అడిషనల్ జి.ప్రేమ్మాజల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో, గురుకుల, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో, శ్రీ శివానీ, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలల్లో త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు.